Regd. No: H/NL 15

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 1-4-1977

Phones Office 990
Res: 606
క్రొత్త డిజైనులు కోరుకొనువారికి
మఫత్ లాల్
గ్రూప్ మిల్స్ షో రూం
ట్రంకురోడ్డు - నెల్లూరునకు
విచ్చేయండి.
అనుమతి పొందిన
తొండెపు బ్రదర్స్

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 13

ప్రసిద్ధిపొందిన
భారత్
టెలివిస్టా టెలివిజన్లను
అమర్చుకొనుటకు
మాతో సంప్రదించండి.
ఫోన్ : 985
ఏ. బి. టెలివిజన్
జిల్లాకోర్టు ఎదురుగా
నెల్లూరు.

## దీ నెల్లూరు ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

సుబేదార్ పేట (ఫోన్ 1159) నెల్లూరు

మాతో సహకరించిన డిస్ట్రిబ్యూటర్సుకు, నెల్లూరుజిల్లా సినీప్రదర్శకులకు, ప్రేక్షకమహాశయులకు, శ్రేయోభిలాషులకు

మా ద్వితీయ వార్షికోత్సవ సందర్భమున హృదయపూర్వక అభినందనలు.

### ప్రదర్శనమునకు సిద్ధముగానున్న చిత్రములు

1. స్నేహం (కలరు)
2. ముత్యాలపల్లకి (కలరు)
3. కళ్యాణమంటపం (కలరు)
4. రహస్యం (కలరు)
5. తేనెమనసులు (కలరు)
6. బంగారుపతకం (కలరు)
7 గండెలుతీసిన మొనగాడు (కలరు)
8 దొంగల్లో మొనగాడు (కలరు)
9 హీరో 76 (కలరు)
10. రాజరాజచోళుడు (కలరు స్కోప్)
11. మనవూరికథ (కలరు)
12. కిలాడి బుల్లోడు (కలరు)
13. స్వప్నసుందరి
14. గండికోటరహస్యం
15. శ్రీకృష్ణావతారం
16. జ్వాలాద్వీపరహస్యం
17. పతిసక్కుబాయి
18. మంచీ చెడు
19. రామాలయం
20. కృష్ణలీలలు
21. విజయసింహ
22. భీష్మ
23. దేశమంటేమనుషులోయ్
24. దొరికితే దొంగలు
25. మనసు-మాంగల్యం
26. రౌడీ రాణి
27. సతీసుమతి
28. తెనాలిరామకృష్ణ
29. పల్లెటూరిపిల్ల
30. గుడిగంటలు
31. మహిషాసుర మర్దని
32. అదృష్టదేవత
33. పిడుగురాముడు
34. నాడు-నేడు
35. పెత్తందార్లు
36. సారంగధర
37. రాజా పేద
38. ఆడవాళ్ళు అపనిందలు
39. దీక్ష
40. అయినవాళ్ళు
41. మహాబలుడు
42. టైగర్ రాముడు
43. బందరాముడు
44. వద్దంటే డబ్బు
45. భార్య
46. కాడెద్దులు ఎకరంనేల
47. తులాభారం
48. తల్లిదండ్రులు
49. బంగారుగాజులు
50. నిండుకుటుంబం
51. అల్లుడొచ్చాడు
52. గుడువునుమించిన శిష్యుడు
53. రణభేరి
54. నిజంనిద్రపోదు
55. కలవారికుటుంబం
56. పంజరంలో పసిపాప
57. పసివానిపగ
58 బస్తీ బుల్ బుల్
59. దున్నేవానిదే భూమి
60. సికింద్రాబాద్ సి. ఐ. డి.
61. మాయామందిరం
62. బావదిద్దిన కాపురం
63. శభాష్‌రంగా
64. జయభేరి
65. మంచిమిత్రులు
66. మనుషులు మమతలు
67. అత్తగారు కొత్తకోడలు
68. దేవకన్య
69. ఖడ్గవీర
70. వాణి దొంగలరాణి
71. జయవిజయ
72. మళ్ళీ పెళ్ళి
73. రైతేరాజు
74. మాగోపి
75. చింతామణి
76. పగపట్టిన మనిషి (కలరు)
77. బాప్పిరాముడు
78. పేదరాశిపెద్దమ్మ కథ
79. దెబ్బకు దెబ్బ
80. పడుచుపిల్ల పగటిదొంగలు
81. అనగా అనగా ఒకరాజు

### తే 6-4-77 ది మా ద్వితీయ వార్షికోత్సవ సందర్భమున మాచిత్రములుప్రదర్శించుథియేటర్లు

| | | |
|---|---|---|
| నెల్లూరు | - రాధ - | స్నేహం (కలరు) (8-4-77 నుండి) |
| నెల్లూరు | - విజయమహల్ - | సారంగధర |
| గూడూరు | - జయరాంటాకీసు - | హీరో 76 (కలరు) |
| నాయుడుపేట | - వెంకటేశ్వరటాకీసు - | ముత్యాలపల్లకి (కలరు) |
| సూళ్ళూరుపేట | - రాయల్ థియేటరు - | స్వప్నసుందరి |
| వెంకటగిరి | - జ్యోతిమహల్ - | జయవిజయ |
| వెంకటగిరి | - తిరుమలేశ టూరింగ్‌టాకీసు | రౌడిరాణి |
| కోట | - రాజరాజేశ్వరిటాకీసు- | నిజం నిద్రపోదు |
| కావలి | - సాయిమహల్ - | ముత్యాలపల్లకి (కలరు) |
| కావలి | - వెంకటేశ్వరటాకీసు- | తెనాలి రామకృష్ణ |
| కావలి | - శ్రీరామ్ - | ఖడ్గవీర |
| కందుకూరు | - వెంకటేశ్వరటాకీస్ - | వాణి దొంగలరాణి |
| ఆత్మకూరు | - శ్రీనివాస మహల్ - | అల్లుడొచ్చాడు |
| వడుగుపాడు | - సుందర మహల్ - | మహాబలుడు |
| కొడవలూరు | - ఎస్. ప్రసాద్‌థియేటర్ - | దేవకన్య |
| బిడవలూరు | - జనార్దన మహల్ - | ఆడవాళ్ళు అపనిందలు |
| అల్లూరు | - విజయమహల్ - | కళ్యాణమంటపం (కలర్) |
| పొదిలి | - వెంకటేశ్వరప్యాలెస్- | బంగారుపతకం |
| పామూరు | - దిల్‌ఖుష్ థియేటర్ - | దొరికితే దొంగలు |
| సంగం | - మారుతీ మహల్ - | మనవూరికథ (కలర్) |
| జనమడుగు | - వెంకటేశ్వర టూరింగ్‌టాకీసు - | మనవూరి కథ (కలర్) |
| బుచ్చిరెడ్డిపాళెం | - మమోలా మహల్ - | పేదరాశి పెద్దమ్మకథ |
| దాగల్లు | - వెంకటేశ్వర టూరింగ్‌టాకీసు - | సతీ సుమతి |
| చెన్నూరు | - పంచరత్న టూరింగ్‌టాకీసు - | రణభేరి |
| జగదేవిపేట | - రామాంజనేయ టూరింగ్‌టాకీసు- | శ్రీలక్ష్మమ్మ కథ |
| కలిచేడు | - కనకదుర్గ టూరింగ్ టాకీసు - | పెత్తందార్లు |
| నర్రావురం | - భారత్ టూరింగ్ టాకీసు - | తల్లిదండ్రులు |
| పెదపుత్తేడు | - గౌతమ్ టాకీసు - | అదృష్ట దేవత |
| వుంజలూరుపాడు | - షిరిషా టూరింగ్ టాకీసు - | అయినవాళ్ళు |
| వంటపాళెం | - హనుమాన్ టూరింగ్‌టాకీసు - | శభాష్ రంగా |
| సర్వేపల్లి | - చంద్రా టూరింగ్ టాకీసు - | మాగోపి |
| వావిళ్ళ | - విజయ టూరింగ్ టాకీసు - | మంచిమిత్రులు |
| పూటుకూరు | - రామకృష్ణ టూరింగ్ టాకీసు - | పంజరంలోపసిపాప |
| ములుముడి | - లక్ష్మివెంకటరమణ టూరింగ్‌టాకీసు- | పసివానిపగ |
| విరువూరు | - శ్రీనివాస మహల్ - | రైతే రాజా |
| పామూరు | - వెంకటేశ్వర టూరింగ్ టాకీస్ - | మనసూ మాంగల్యం |
| దర్శి | - వెంకటేశ్వర టూరింగ్ టాకీస్ - | నిండుకుటుంబం |
| వులసపాడు | - నవరంగ్ మహల్ - | రాజా పేద |
| గునుపాడు | - సుబ్రహ్మణ్యస్వామి టూరింగ్‌టాకీస్ - | తులాభారం |
| బ్రాహ్మణక్రాక | - తిరుమలేశ టూరింగ్ టాకీస్ - | రహస్యం (కలర్) |
| ఇందుకూరుపేట | - వెంకటేశ్వర టూరింగ్ టాకీస్ - | కిలాడి బుల్లోడు (కలర్) |
| గూడూరు | - సుందరమహల్ - | రామాలయం |
| తోటపల్లిగూడూరు | - వెంకటేశ్వరటూరింగ్‌టాకీసు - | పిడుగురాముడు |

# కొత్త ప్రభుత్వం

శ్రీ మొరార్జీ ప్రధానిగా, పంతొమ్మిదిమంది మంత్రులతో కేంద్రంలో ఏర్పడిన ప్రభుత్వం బాలారిష్టాలు దాటింది; నిత్యకార్యక్రమాలలో నిలకడగా కొనసాగుతున్నది. జనతా-ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లు సర్దుబాటు చేసుకొని, శ్రీ జగజీవన్‌రాం మంత్రివర్గంలో చేరి, ప్రారంభంలోనే పొడచూపిన చర్చలు సందేహాలు సమసిపోయి, దీనిక భయసందేహాలు తొలగి జనతా ప్రభుత్వం స్థిరపడినందుకు ప్రజలు సంతృప్తి చెందారు. మొరార్జీ ప్రభుత్వం అధికసంఖ్యాక ప్రజల ఆశలు ఆకాంక్షల ప్రతిరూపం; అందువల్ల దానికి ప్రజల సుహృద్భావం, శుభాకాంక్షలు పరిపూర్ణంగా వున్నాయి.

ప్రధాని మొరార్జీ, తదితర జనతా పార్టీ నాయకులు విజయగర్వంతో మిడిసిపడటం లేదు; ఆ అపూర్వ విజయాన్ని తమమీదపెట్టిన బరువు బాధ్యతగా వారు ధ్యానంతో సదావుతున్నారు. తమపార్టీ ప్రభుత్వం వొడిదుడుకులు లేకుండా కొనసాగడానికి జనతా నాయకుల ఈ నమ్రత ఎంతగానో దోహదమిస్తుంది. ఇందిరా గాంధీమీదగాని, మరొకరిమీద గాని ప్రతీకారచర్యలకు తాము పూనుకో బోమని మొరార్జీ ప్రకటించారు. ఆయనే కాదు-జగజీవన్‌రాంకూడా అదే వైఖరి నవలంబిస్తున్నారు. మాజీ ప్రధానికి నొప్పిగలిగించే మాట అనవద్దని తన అనుయాయులకు, జనతా పార్టీ వారికి విజ్ఞప్తిచేశారు. అటువంటి వుదాత్తవైఖరి పరిణత నాయకత్వానికే చెల్లుతుంది. అటువంటి నాయకత్వం లభించినందుకు జనతాపార్టీయేకాదు, అందరూ సంతోషించవచ్చు.

జనతాపార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు చేసిన వాగ్దానాలన్నిటిని నెరవేరగలమని ప్రధాని మొరార్జీ ప్రకటించారు; రాష్ట్రపతి ప్రసంగంలో ఆ విషయాన్ని స్పష్టంచేశారు. ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులను తాము చేయబోవటంలేదని మీసు పదే పదే చెప్తున్నారు. అది సముచితమైన ధోరణి. దానితోపాటు గత ప్రభుత్వం చేసిన వాటిలో మంచి ఏదైనావుంటే, దానిని గ్రహించగలిగేట్లు వుండాలి. అటువంటి ప్రభుత్వ విధానం సంయమన దృష్టికి నిదర్శనంగా వుంటుంది. అప్పుడే జనప్రభుత్వ తన ప్రత్యేకత, ఆధిక్యత ఏమీవుండదు. బరోడా డైనమైట్ కేసును ప్రభుత్వం ఉపసంహరించుకున్నది. ఆ కేసు మంచి చెడ్డలు, నిజానిజాలు న్యాయా న్యాయాల సంగతి ప్రజకు తెలియదు; కేసు పెట్టడం, విచారణ జరుగుతుండడం మాత్రం తెలుసు. అందువల్ల ఉపసంహరించడంలోని ఔచిత్యానౌచిత్యాలను గూర్చి మేము తీర్పు ఇవ్వదలచలేదు. కానీ మొరార్జీ ప్రభుత్వం వచ్చీరాగానే చేసిన ఆ చర్య ఒక న్యాయాధిపతి ఆక్షేపణకు గురియైన దనే సత్యాన్ని కొత్త ప్రభుత్వం గుర్తించాలి.

జనతా ప్రభుత్వం రాష్ట్రపతి ప్రసంగంలో తాను అనుసరించదలచిన విధానాన్ని ప్రకటించింది. ఎమర్జెన్సీకి ముందు ఎటువంటి పరిస్థితి వుండేదో దాన్ని పునరుద్ధరించగలనన్నది. 42వ రాజ్యాంగ సవరణను రద్దుచేయగలదని; అత్యవసర పరిస్థితి సమయంలో అమలుకు వచ్చిన నిర్బంధశాసనాలన్నిటినీ కూడా తొలగించగలనన్నది మీసా, న్యాయవిచారణ లేకుండా నిర్బంధించడానికి వీలు కల్పించే చట్టాన్నిరద్దు చేయడం, పత్రికల స్వేచ్ఛను పూర్తిగా పునరుద్ధరించడం, ఆకాశవాణినిస్వతంత్ర వాణిగ చేయడం, ఎన్నికల అక్రమాలకు సంబంధించి ప్రధాని పదవిలో ఉన్నవారికి కల్పించిన ప్రత్యేకహక్కును తొలగించడం, కుటుంబ నియంత్రణను స్వచ్ఛందం చేయడం, నిరుద్యోగాన్ని నిర్మూలించడం, పల్లెలకు - వ్యవసాయానికి-కుటీరపరిశ్రమలకు ప్రాధాన్యమివ్వడం, బడుగు ప్రజానీకాన్ని పునఃపరిశీలించడం, నిజమైన లౌకిక విధానాన్ని అనుసరించడం-జనతా ప్రభుత్వం చేసిన వాగ్దానాల్లో వున్నాయి.

## జనతారైతు

ఇవన్నీ హర్షణీయమైన అంశాలు, ప్రజల అభీష్టాలకు ప్రతిబింబాలు. పార్టీలు వ్యక్తులు కాకుండా ప్రజాహితమే లక్ష్యమైన ప్రభుత్వానికి ప్రజల అండదండలు పూర్తిగాలభిస్తాయి. అటువంటి ప్రజాసహకారాన్ని పొందగలదని ఆశిస్తూ, మొరార్జీ ప్రభుత్వానికి మా శుభాకాంక్షలందజేస్తున్నాము. *

# నేరాన్ని శిక్షించి నేరస్తుణ్ణి సంస్కరించే దృక్పథం రావాలి!

ఇరవై ఒక్కనెలల నిషేధాజ్ఞ నిర్బంధం నుండి విడుదలై ఈ రోజున జైలునుండి బయటికి వస్తున్న డిటెన్యూల మనసులు జైళ్ళలో ఏళ్ళ తరబడిగా మగ్గుతున్న వేల కొద్ది రాజకీయఖైదీల, అమాయిక ఖైదీల బాధలతో, కన్నీళ్ళతో బరువుగా వున్నాయి. ఎన్నో కుట్రకేసులు యింకా ఇతర రాజకీయమైన కేసులలో నిందితులయినవాళ్ళు నిర్బంధంలో వున్నారు.

అంతేకాదు, చేయని నేరాలకు గురై శిక్షలు అనుభవిస్తున్న వాళ్ళు క్షణికమైన ఆవేశాలకు గురై నేరంచేసి యావజ్జీవ శిక్షలనుభవిస్తూ పశ్చాత్తాపంతో, బాధలతో కృంగిపోతున్న వాళ్ళు, మతి చలించినవాళ్ళు తీవ్రమైన జబ్బులకులోనైన వాళ్ళు, గుడ్డివాళ్ళు, కుంటివాళ్ళు, కుష్ఠువాళ్ళు -ఒకరేమిటి, 'బాధాసర్పదష్టు' లెందరో వెలుగుకోసం, నూతన జీవితంకోసం తపించిపోతున్నారు. నేరాన్ని శిక్షించి, నేరస్తుణ్ణి సంస్కరించే దృక్పథం అవలంబించి వుంటే వీరిలో అత్యధికులు సరియైన నైతిక సామాజిక జీవితంతో బయటి ప్రపంచంలో తలయెత్తుకొని బతికేవారే. కాబట్టి ఈ సందర్భంలో ఇటువంటి ఖైదీల విడుదల గురించి సానుభూతితో ఆలోచించాలని కోరుతూ, కుట్రకేసులు, ఇతర రాజకీయమైన కేసులు వెంటనే ఎత్తివేయాలని, వాటిలో నిందితులుగాగాని, శిక్షలుపడిగాని జైళ్లలో వున్న రాజకీయఖైదీలందర్నీ వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. యావజ్జీవ శిక్షలు, ఇతర దీర్ఘకాలిక శిక్షలు అనుభవిస్తున్న 'సి' క్లాసు ఖైదీలకు క్షమాభిక్ష పెట్టడమో, శిక్షాకాలం బాగా తగ్గించడమో, న్యాయమని భావిస్తున్నాము.

కొత్తప్రభుత్వం తన అవతరణను పురస్కరించుకుని వెంటనే ఈపనికి పూనుకొని, తీవ్రమైన జైలు సంస్కరణలు తీసుకరావాలని కోరుతున్నాము

—కె. వి. రమణారెడ్డి

హైదరాబాదు —చెరబండరాజు

—గుర్రం విజయకుమార్

—కె. వెంకటేశ్వరరావు

## పిల్లలకు వ్యాక్సినేషన్లు

పసిపిల్లలకు వ్యాక్సినేషన్లు వేసేముందు వారి తల్లి దండ్రులనుండి తప్పనిసరిగా కొంత సమాచారం సేకరించాలి. బి.సి.జి వేసేముందు మాంటో టెస్టు చేయాలి. నెగటివ్ రిజల్టు వస్తేనే వ్యాక్సినేషన్ వెయ్యాలి. చాలామంది పిల్లకాయలలో ప్రయిమరీ కాంప్లెక్సు వుంటుంది. అటువంటి వారికి వేయగూడదు.

ఇటీవల తిరుపతి వైద్యబృందం యల్లాయపాళెంలో వ్యాక్సినేషన్లు వేసింది. అప్పుడు మా పిల్లలిద్దరికి బి.సి.జి వేశారు. వాళ్లకు మూడేళ్లనాడు కాంగ్ప్రైమరీ, టి.బి గ్లాండ్స్ వచ్చాయి. అయినా వ్యాక్సినేషన్లు వెయ్యడంతో నేటికీ వుండుమానలేదు.

అన్నీ తెలిసిన తిరుపతి వైద్యబృందమే యిటువంటి పొరబాట్లు చేసిందంటే ఇక సామాన్య వైద్యులు పొరబడటంలో విశేషమేముంది? కాబట్టి ఇట్లాంటి కార్యక్రమానికి రెండురోజుల ముందుగా పిల్లలఆరోగ్యం గురించి ఒక ప్రశ్నావళి పత్రంద్వారా తల్లిదండ్రుల నుండి సమాచారం సేకరించి ఆ తర్వాతనే వైద్యం చేయాలి.

## జనవాణి

మశూచి, బి.సి.జి, ట్రిపుల్‌యాంటిజన్, పోలియో వ్యాక్సినేషన్లు గ్రామాలలోని పేదసాదలకు అందుబాటయ్యేట్లు చేయాలి. అంతకంటే ముఖ్యం అమందులను సరైన పద్ధతిలో యివ్వడం.

—చెలంచర్ల భాస్కరరెడ్డి

ఎల్లాయపాళెం

13 ఏండ్లుగా మద్రాసులో మీ ఆదరాభిమానాలుపొందిన నెల్లూరివారి ఏకైక

మాంసాహార భోజనశాల

ప్రశాంత ప్రదేశమునందు రుచికి, శుచికి మారుపేరుగా నిలిచియున్న

హొటల్ నవయుగ

లాడ్జింగ్ అండ్ నాన్ వెజిటేరియన్ మీల్స్

1, బిషప్ అవెన్యూరోడ్డు,

మైలాపూర్ - మద్రాసు-600004

ఎల్లప్పుడూ మీపై అభిమానం, అనురాగం, ఆప్యాయత కలిగియుండు

మీ "నవయుగ"కు విచ్చేయండి.

త్వరలో మా ఏర్‌కండిషన్డ్ డైనింగ్‌హాల్ ప్రారంభం.

ఇట్లు

మీ నవయుగ.

నెల్లూరు మూలాపేటలో వేంచేసియుండు

# శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవము

## 30–3–77 నుండి 9–4–77 వరకు జరుగును

భక్తులు విచ్చేసి స్వామివారి దర్శనము చేసుకొని తీర్థప్రసాదములు స్వీకరించి
స్వామివారి కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

### — ఉత్సవ కార్యక్రమము —

| తేది | వారము | ఉదయము | (పేటఉత్సవములు) ఉభయకర్తలు. | రాత్రి | ఉభయకర్తలు. |
|---|---|---|---|---|---|
| 30-3-77 | బుధవారం | | | అంకురార్పణ | లేటు దొ. శంశెట్టి రాధాకృష్ణయ్య జ్ఞాపకార్థం మాధవరావుస్టోర్స్, నెల్లూరు. |
| 31-3-77 | గురువారం | ధ్వజారోహణము | శ్రీ బి. సుందరరామరెడ్డి బి. ఎ. బి. యల్. అడ్వొకేటుగారు, నెల్లూరు | శేషవాహనము (నెల్లూరుఉత్సవము) | లేటు శ్రీ వనమా పిచ్చయ్యశ్రేష్ఠిగారి జ్ఞాపకార్థం శ్రీ వనమా వెంచయ్య గారి భార్య ధనమ్మగారి వాగ్దానముప్రకారము శ్రీ దగ్గి వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారు పెద్దబజారు, నెల్లూరు, |
| 1-4-77 | శుక్రవారం | సూర్యప్రభ | శ్రీ నాగులపాటి వరదారెడ్డిగారు (రెడ్డి అండ్ రెడ్డి నెల్లూరు) | హంస (నెల్లూరు ఉత్సవము) | శ్రీ దటి నారాయణశెట్టి సంతపేట, నెల్లూరు |
| 2-4-77 | శనివారం | యాళి | శ్రీ టంగుటూరు వెంకటచలపతిరావు & బ్రదర్స్, సంతపేట, నెల్లూరు | చంద్రప్రభ (నెల్లూరు ఉత్సవం) | లేట్ ఇస్కా వెంకమ్మగారి జ్ఞాపకార్థం కుమారుడు శ్రీ ఇస్కా ఆంజనేయులురెడ్డిగారు, కాపువీధి, నెల్లూరు |
| 3-4-77 | ఆదివారం | దప్పరం | హోటల్ నవయుగ, ప్రొ॥ బెజవాడ వాగేశ్వరరావు, ట్రంకురోడ్డు- నెల్లూరు | హనుమంత సేవ (నెల్లూరు ఉత్సవము) | శ్రీ నారపరెడ్డి సుబ్బారావుగారు ప్రొప్రయిటర్ శ్రీ క్రిష్ణా పెయింట్స్ అండ్ హార్డ్‌వేర్, సంతపేట,నెల్లూరు |
| 4-4-77 | సోమవారం | మోహిని | శ్రీ పాలగాటి చంద్రశేఖరరెడ్డి మూలాపేట, నెల్లూరు | గరుడసేవ (నెల్లూరు ఉత్సవము) | శ్రీమతి దొడ్ల శంకరమ్మగారు, భర్త శ్రీ దొడ్లశేషారెడ్డిగారు రామమూర్తినగర్, నెల్లూరు |
| 5-4-77 | మంగళవారం | కళ్యాణము | | కళ్యాణము సా. 6-00 వీనుగు సా. 9-00(పేట ఉత్సవము) | లేట్ శ్రీ నూరా వెంకటరెడ్డిగారి దానపత్రము ప్రకారము |
| 6-4-77 | బుధవారం | రథము | లేట్ నూకల సీతమ్మగారి వీలునామా ప్రకారం శ్రీ పేటేటి సుబ్బరాయులు శ్రేష్ఠిగారు, చిన్నబజారు, నెల్లూరు | పుష్పకోటి విమానం (నెల్లూరు ఉత్సవము) | శ్రీ అల్లాడి వాసుదేవ BSC., B.L., A.C.A. ఆడిటర్,నెల్లూరు |
| 7-4-77 | గురువారం | వసంతోత్సవం | శ్రీ కోటారెడ్డి సుబ్బరామిరెడ్డిగారు రామలింగాపురం, నెల్లూరు | గుఱ్ఱం (పేటఉత్సవం) | కీర్తిశేషులు శ్రీ పులుగోటి పెంచలురెడ్డిగారి జ్ఞాపకార్థము వారిభార్య శేషమ్మగారు, అధ్యక్షంవారివీధి, నెల్లూరు |
| 8-4-77 | శుక్రవారం | తీర్థవాది | లేటు గుడుగుంట పున్నయ్య జ్ఞాపకార్థం కుమార్తె శ్రీమతి వాగవ నెమ్మగారు మధ్వపతివారివీధి, నెల్లూరు | పొన్నవాహనం (పేటఉత్సవం) | కీర్తిశేషులు వజ్జిగ సీతారామిరెడ్డి, సుబ్బమ్మగార్ల జ్ఞాపకార్థము వారి కుమారుడు శ్రీ మజ్జిగ దశరథరామిరెడ్డిగారు (ట్రస్టీ) కాపువీధి, నెల్లూరు. |
| 9-4-77 | శనివారం | | | అవరోహణం (దప్పరం) | శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డిగారు, సిటీ మెడికల్‌స్టోర్స్ ట్రంకురోడ్డు, నెల్లూరు |

బంగారు గరుడసేవ ఉత్సవము బంగారు గరుడ వాహనముపై అతివైభవముగా జరుపబడును.

### — సంగీత కార్యక్రమము —

1-4-77 శుక్రవారం సా. 6-30 గంటలకు శ్రీ కోన అండ్ పార్టీవారిచే లలిత సంగీత కచ్చేరి

2-4-77 శనివారం సా. 6-30 గంటలకు గాత్రకచేరి సంగీత విద్వాన్ శ్రీమతి యం. విద్యుల్లత బి. ఎ.,

3-4-77 ఆదివారం రాత్రి 6-30 నుండి 10-00 గంటలవరకు సంగీతోపన్యాసము శ్రీ యిలపావులూరి కామేశ్వరరావు ఎం.ఎ.,బి.ఇడి., అండ్ పార్టీ

4-4-77 సోమవారం సా॥ 6-30 నుండి 9-00 గంటలవరకు గొప్ప నాదస్వర కచ్చేరి నాదస్వర విద్వాన్ శ్రీ డి. నరసింహులు & పార్టీ స్పెషల్ డోలు. శ్రీ సి. యం. రాజగోపాల్, శ్రీ కె. యం. గురవయ్య వారిచే కచ్చేరి జరుగును. తదుపరి శ్రీ స్వామివారి ఉత్సవంతోటి వాయించెదరు. రాత్రి 9 గంటలనుండి హరికథా కాలక్షేపం. తెనాలి వాస్తవ్యులు సువర్ణహస్త గంటాకంకణ బిరుదాంకితులు, విద్యాదానకర్ణ కలవతి యక్షగాన కళానిధి మకరకుండ వెయూర కనకాభిషేక సన్మానితులు శ్రీ తెల్లావఝల వెంకటేశ్వరగుప్త భాగవతార్ గారిచే

5-4-77 మంగళవారం సా. 6-00 నుండి 10-00 గంటలవరకు గొప్ప నాదస్వర కచ్చేరి శ్రీ డి. నరసింహులు అండ్ పార్టీ. పదుపరి స్వామివారి ఉత్సవముతోటి వాయించెదరు.

6-4-77 బుధవారము రాత్రి 7-00 గంటలనుండి హరికథాకాలక్షేపము శ్రీమతి పి. సరస్వతి భాగవతారిణి

7-4-77 గురువారం రాత్రి 7-00 గంటలనుండి హరికథా కాలక్షేపము హరికథా మృదుమధుర గాయని ఆల్ ఇండియా రేడియో కళాకారాలు శ్రీమతి పి. అరుణకుమారి భాగవతారిణి

8-4-77 శుక్రవారం రాత్రి 7 గంటలనుండి రామకృష్ణ నాట్యమండలి పొన్నాల రామ సుబ్బారెడ్డి అండ్ పార్టీవారిచే సత్యహరిశ్చంద్రీయం నాటక ప్రదర్శన

9-4-77 శనివారం రాత్రి 7-00 గంటలనుండి శ్రీ మూలాపేట నాట్యమండలివారిచే నాటికలు ప్రదర్శింపబడును.

భవదీయులు, శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థాన ధర్మకర్తలు,

శ్రీ ఆనం వెంకటరెడ్డి మేనేజింగ్ ట్రస్టీ (చిన్నశిబివరల శాలామాత్యులు) శ్రీ మన్నెం శ్రీనివాసరెడ్డి, శ్రీ మజ్జిగ దశరథరామిరెడ్డి

శ్రీ ఆనం చంద్రశేఖరరెడ్డి, శ్రీ తమ్మల సుబ్బారెడ్డి. యం. నరసింహారెడ్డి మేనేజరు

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)